


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, అక్టోబర్ 26, 2023 పేజీలు :


## మౌనం వెనుక 'మతలబు' ఏమిటీ..?

**- కేటీపీపీలో దొంగలను కాపాడుతున్నదెవరు..**

**- ఐదు నెలలు కావస్తున్నా నత్తనడకన విచారణ..**

**- పగడ్బందీగా నిఘా ఉన్న కేటీపీపీ లో ఇంటిదొంగలు బయటపడినా పట్టించుకోని ఉన్నతాధికారులు..**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ లో విలువైన సామాగ్రి మాయమైన సంఘటనపై మౌనం వహించడం వెనుక 'మతలబు' ఏమిటని జిల్లాలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు ఈ సంఘటనలో దొంగలను కాపాడుతున్న దెవరోనని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఐదు నెలలు కావస్తున్నా కేసులో పూర్తిస్థాయిలో పురోగతి సాధించలేకపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. పగడ్బందీగా నిఘా ఉన్న కేటీపీపీ లో రూ. 82 లక్షల విలువైన వస్తువులు మాయం కావడం, అవి మాయం చేసింది ఇంటిదొంగలేనని బయటపడినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా, పోలీసుల విచారణలో మరో 11 మంది ఇంటి దొంగలు బయటపడ్డారు. వారిపై కేసు నమోదై ఇరవై రోజులు కావస్తున్నా, ఇంతవరకు అరెస్టు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- ఐదు నెలలక్రితమే చోరీ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 1100 వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రంలో సుమారు ఐదు నెలల క్రితం భారీ చోరీ జరిగింది. ప్రాజెక్ట్ స్టోర్ రూమ్ లో రూ.82 లక్షల విలువచేసే మెటీరియల్ చోరీకి గురైనట్లు అధికారులు అప్పటికే ఆలస్యంగా గుర్తించారు. ఈ విషయం జెన్కో సీఎండీ దృష్టికి వెళ్లడంతో సీరియస్ గా తీసుకున్నారు. గత జూన్ 6 న జెన్కో అధికారులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. కేటిపీపీ డీఈ నుండి ఆర్టిజన్ వరకు అప్పట్లో 60మంది ఉద్యోగులను పలుమార్లు విచారించారు. ఈ క్రమంలో కేటీపీపీకి సంబంధించిన కొన్ని పరికరాలు చెల్పూర్ లోని కళ్యాణి ఇంజనీరింగ్ వర్క్ షాప్ లో లభ్యం కాగా షాపు యజమానితో పాటు విక్రయించిన అధికారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అప్పట్లో లభ్యమైన షాపు యజమాని ఫోన్ కాల్ డేటా ఆధారంగా మరో 11 మంది ఉద్యోగులపై కేసు నమోదు అయ్యింది. అయితే ఈ సమాచారం తెలుసుకున్న కేటీపీపీ ఉద్యోగులు సంబంధం లేని విషయంలో అధికారులపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించడంపై కేటిపీపీ ఉద్యోగులు అప్పట్లో విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. కేసు కు సంబంధించిన విచారణ పోలీసులతో కాకుండా జెన్కో విజిలెన్స్ అధికారులతో చేయించాలని వారు డిమాండ్ చేశారు. విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులకు అధికారులు సిఎల్ వేయడం కూడా జరిగినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న అధికారులకు, ఉండేందుకు ఇల్లు, ఉచిత కరెంటు ఏసి సౌకర్యం, స్వచ్ఛమైన గోదావరి జలాలు, మెడికల్ అలవెన్స్ ఇస్తున్నప్పటికీ ఇలాంటి దొంగతనానికి పాల్పడి తిన్నింటి వాసాలు లెక్కపెట్టినట్లు చేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. వారి పనితీరు దొంగలుగా మారి విలువైన సామాగ్రిని తస్కరించడం వారి స్వార్థ బుద్ధికి నిదర్శనంగా మారిందనే గుసగుసలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇదంతా ఇంటర్నల్ ఆడిట్ లో బయటపడడం, గణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు -మిగతా 2లో

## మా పూర్తి మద్దతు నన్నపనేని నరేందర్ కే

**- వరంగల్ ఓల్డ్ ఫర్నిచర్ అసోసియేషన్ వారి ఏకగ్రీవ తీర్మానం**

**- ఆపదన్నవారికి అండగా ఉండడమే నాకు తెలుసు**

**- మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే జిమ్మేదారి నాది**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 25, మనం ప్రతినిధి :** వరంగల్ ఓల్డ్ ఫర్నిచర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 33వ డివిజన్ లోని రాజశ్రీ గార్డెన్లో జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నన్ను నరేందర్ హాజరైనారు. ఓల్డ్ ఫర్నిచర్ అసోసియేషన్ వారి పూర్తి మద్దతు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు తెలిపుతూ వారు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ స్థితిగతులు తెలిసిన బిడ్డగా ఈ నియోజకవర్గంపై పూర్తి అవగాహనతో తాను మేయర్ గా ఎమ్మెల్యేగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ వస్తున్నానన్నారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలలో 65 సంవత్సరాలు ఇతర రాజకీయ పార్టీలు పరిపాలించాయని ఏనాడు వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని గత పాలకులు ఈ ప్రాంత అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అలాంటి వాళ్ళు ఇప్పుడు ఓట్ల కోసం మళ్ళీ వస్తున్నారన్నారు. ఈ ప్రాంతం వారైతే ఈ ప్రాంతంపై ఒక అవగాహనతో ఉంటారని నేడు ఇతర పార్టీల నుండి వచ్చే నాయకులు ఒకరు గీసుకొండ మరొకరు వర్ధన్నపేట వాస్తవ్యులని ఈ ప్రాంతం పై వారికి అవగాహన లేదని గతంలో గెలిచిన అభివృద్ధి ఏం చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వ్యక్తిగా తనకు అన్నీ తెలుసు కాబట్టి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తూ వస్తున్నానన్నారు. ఈ ప్రాంతంలో జిల్లా కేంద్రం నూతన కలెక్టరేట్ నూతన బస్టాండ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇన్నర్ రింగ్ రోడ్ ఈ ప్రాంత ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి నాయకత్వంలో ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో 24 అంతస్తుల హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు అన్ని రకాల వైద్యాలు హాస్పిటల్ లో అందుతాయని అత్యవసరమైన మన హైదరాబాద్ పోవాల్సిన అవసరం లేదన్నారు. విద్యలో భాగంగా నియోజక వర్గంలో ఏడు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కో విద్యార్థికి లక్షా ఇరవై వెలి వెచ్చించి నాణ్యమైన విద్యా మంచి భోజనం అన్ని వసతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు ఇండ్ల -మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**-అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ లోకి వలసలు...**

**-నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న ప్రతిపక్షాలు...**

**గులాబీ కండువాను కప్పి**

**-పార్టీలోకి ఆహ్వానించిన పెద్ది సుదర్శన్ రెడ్డి**



**చెన్నారావుపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం అవుసుల తండా, కందిగడ్డ తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ లోకి చేరడం జరిగింది. నూతనంగా చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పెద్ది మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ ఫలాలు నిరుపేదలకు సక్రమంగా అందడంతో బిఆర్ఎస్ పై ప్రజలు సానుకూలతతో ఉన్నారని అందుకే నియోజవర్గంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అయిపోతున్నాయని హ్యాట్రిక్ దిశగా బి ఆర్ఎస్ దూసుకుపోతుందన్నారు. -మిగతా 2లో

## ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**-లక్ష మందితో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ భారీగా తరలిరానున్న నియోజకర్గ ప్రజానీకం**

**-వర్ధన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి : ఎమ్మెల్యే ఆరూరి రమేష్**



**వరంగల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని భట్టుపల్లిలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట శాసనసభ్యులు, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ లక్ష మందితో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి బిఅర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రానున్నారని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అభివృద్ధితో పాటు, అనేక సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది సీఎం కేసీఆర్ ది అని -మిగతా 2లో

## మౌనం వెనుక 'మతలబు' ఏమిటీ..?

**మొదటి పేజీ తరువాయి....** కావడంతో ఈ తతంగం అంతా వెలుగు చూసింది. ఏదీ ఏమైనా ఈ దొంగతనం కేసులో ఆ పదకొండుమందిని ఎందుకు అరెస్టు చేయడం లేదు, విచారణ ఎందుకు ముందుకు కదలడం లేదనే దానిపై విమర్శలు ఊపందుకున్నాయి. ఈ విషయమై భూపాలపల్లి డీఎస్పీ ని వివరణ కోరగా విచారణ జరుగుతుందని కొట్టిపారేశారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**మొదటి పేజీ తరువాయి....** పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటామన్నారు. కొత్త పాత అంతా కలిసి సమిష్టిగా పార్టీని మరోమారు గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలకు నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేసే అర్హతే లేదని మనం చేసిన అభివృద్ధి ప్రజల్లోకి ఖచ్చితంగా తీసుకు వెళ్ళగలిగితే గెలుపు ప్రభంజనం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్ యాదవ్, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేద్దాం



**మొదటి పేజీ తరువాయి....**

అన్నారు. అభివృద్ధి ప్రదాత ఈ కార్యక్రమానికి రానున్నారని అత్యధిక సంఖ్యలో ప్రజలు, లబ్ధిదారులు పాల్గొననున్నారని ఇందుకోసం యువతి యువకులు, పార్టీ నాయకులు వస్తున్నారని అన్నారు. సభ స్థలంలో రెండు దిక్కుల పార్కింగ్ ప్రదేశాలను,హెలి ప్యాడ్ ను ఏర్పాటు చేసినందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. ఎక్కడ అవాంతరాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. 10 ఏళ్లలో ఎంతగానో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, భారీ మెజారిటీ ఇచ్చినటువంటి కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయని నిత్యం ప్రజల్లో ఉండేటువంటి నాయకుడినే ప్రజలు నమ్ముతారని అన్నారు. కరోనా కష్టకాలంలో, వరదల సమయంలో అన్ని రకాలుగా ప్రజలను ఆదుకున్నటువంటి నన్ను మరోమారు ప్రజలు ఆశీర్వదిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు.











# ఆనందాన్నిచ్చిన గ్లోరియస్ పాటలు

**-అద్భుత వాక్యాన్ని అందించి పాటలు పాడిన సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్**

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, మనం న్యూస్ :** అభిషక్తులైన దైవజనులు, గాయకులు కలిసి పాడిన గ్లోరియస్ పాటలు ఆధ్యాత్మిక బలాన్ని, ఆనందాన్ని అనుగ్రహించాయి. నేడు ప్రారంభమైన పరిశుద్ధాత్మ దేవుడి గ్లోరియస్ పాటల ఆవిష్కరణను సిస్టర్ షారోన్ షెకినా గ్లోరీ కాలేబ్ అద్భుతమైన వాక్యము పాటలు స్నేహితులను, బంధువులను బలపరుచునని, మరిన్ని పాటల కొరకు పాల్ ఇమాన్యుయేల్ యూ ట్యూబ్ ఛానెల్ ను సబ్‌స్క్రైబ్ చేయాలన్నారు.







# పన్నుల సేకరణ వేగవంతంగా చేయండి

**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 25, మనం న్యూస్ :** పన్నుల సేకరణలో వేగం పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిడబ్లుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారిగా పన్నుల సేకరణ, టీఎస్ బి-పాస్, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, తదితర అంశాల లపై అధికారులతో టౌన్ ప్లానింగ్, ట్యాక్స్‌సేషన్ అధికారులతో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.98.21 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 34.21 కోట్ల రూపాయలతో వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్



టాక్స్ పై శ్రద్ధ వహించాలన్నారు. ఆర్ఐ ల వారిగా పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, పక్షం రోజుల్లో పురోగతి సాధించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. 100 బడా బకాయిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించిన ఇప్పటినుండే వారి నుండి పన్నులు వసూలు చేయాలని తెలిపారు.ఎన్నికల విధులకు సమాంతరంగా విధులు నిర్వర్తిస్తూ రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మహా నగర పరిధిలో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది మ్యుటేషన్ అయిన కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సిటీజన్ చార్టర్ ను పటిష్ఠంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసేస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరణ జరిగే విధంగా రెవిన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమ, అనుమతి లేని గృహాలు నిర్మాణాలు జరగకుండా చైన్ మెన్ లు నిత్యం క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. టీఎస్బిపాస్ లో పెండింగ్ లో లేకుండా దస్త్రాలు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, సిపి వెంకన్న, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణ రెడ్డి, ఏసీపీలు, పట్టణ ప్రణాళిక,అధికారులు, ఐటీ మేనేజర్ రమేష్, ఆర్ఓ లు, ఆర్ఐ లు, చైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# మా పూర్తి మద్దతు నన్నపనేని నరేందర్ కే

**మొదటి పేజీ తరువాయి....** పట్టాలు అందిం చడం జరిగిందని సిసి రోడ్లు డ్రైనేజీలు ఇతర అభివృద్ధికి కార్యక్రమాలు ఇప్పటికే చాలా చోట్ల పూర్తయ్యాయని ఏనాడు అభివృద్ధికి నోచుకోని మండి బజార్ చౌరస్తా రోడ్లను తానే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చేశామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దేవాలయాలు చర్చిలు మసీదులో అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని అది మీ కళ్ళముందే కనబడుతుంది అన్నారు. గతంలో పరిపాలించిన నాయకులు అజంజాహి మిల్స్ అమ్ముకొని కార్మికులను రోడ్డున పడేశారని కెసిఆర్ పెద్ద మనసుతో సంగం మండలంలో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేశారని అందులో ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పారని అందులో పదివేల ఉద్యోగాలు మన ప్రాంత బిడ్డలకు అందబోతున్నాయన్నారు.కెసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3000 భృతి అందించబోతున్నారని, రైతుబంధు 16 వేలకు పెంచబోతున్నారని, ఆసరా పెన్షన్ 2 వేల నుండి 5 వేలకు, వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి 15 లక్షలు, వంట గ్యాస్ 400 రూపాయలకే ముఖ్యమంత్రి కేసీఆర్ అందించబోతున్నారని రాబోవు ఎన్నికల్లో కేసీఆర్ ని బలపరుస్తూ తన కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వరంగల్ తూర్పు అభివృద్ధిని కొనసాగించాలని ఎమ్మెల్యే కోరుకున్నారుఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగి ఈ ప్రాంత బిడ్డలతో కలిసిమెలిసి బతికిన తనకు మద్దతుగా నిలిచిన ఓల్డ్ ఫర్నిచర్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ డివిజన్ అధ్యక్షులు మీరిపల్లి వినయ్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్,వరంగల్ ఓల్డ్ ఫర్నిచర్ అసోసియేషన్ పెద్దలు, మైనారిటీ నాయకులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు

## శ్రద్ధాంజలి ఘటించిన కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ జిడబ్ల్యూఎంసీ 3 వ డివిజన్లో నలంద విద్యా సంస్థల చైర్మన్, వరంగల్ జిల్లా వడుప్ప అధ్యక్షులు బొల్లం కనకయ్య, బొల్లం రాజేందర్ తండ్రి బొల్లం కాటయ్య మరణించగా వారి పార్ధీవదేహానికి వర్ధన్నపేట మాజీ శసనసభ్యులు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీధర్ తోపాటు డివిజన్ అధ్యక్షులు వడ్డేమనుకోట తిరుపతి, పల్లం భాస్కర్, లింగమూర్తి, కట్టయ్య తదితరులు ఉన్నారు.

## వడ్డెర కులస్తుల ఆందోళన



**వర్ధన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణం వడ్డేర కులస్తుల స్మశాన వాటికలో గోరీలు తొలగించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వడ్డెర కులస్తులు ఆందోళన చేశారు.

## ఎమ్మెల్యే నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు రంగలిలా మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## బిఆర్ఎస్ లో చేరిన 8 కుటుంబాలు



**నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** దుగ్గొండి మండలం మందపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మొత్తం 8 కుటుంబాలు బుధవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. చేరిన వారిలో బడ్ల బ్రహ్మాచారి, బడ్ల రాజేష్, పోతుల సూరయ్య, మనోజ్ కుమార్, కూనమల్ల మల్లయ్య, బొమ్మేన రాజయ్య, బూర్గుల కిషన్, రావు, బూర్గుల రాజబాబు ఉన్నారు. వీరిని మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, క్లస్టర్ బాధ్యతలు మండల నాయకులు కంచరకుంట శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**- నిజాయితే మా మార్గంగా**
**- అభివృద్దే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి**
**-బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ**



**హనుమకొండ, అక్టోబర్ 25, మనం న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ బుధవారం హనుమకొండ సుబెదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో వాకర్స్ ని కలిసి ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కి అవకాశం కల్పించి డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటుకు సహకరించాలని వాకర్స్ ని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిందే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి క్షేత్రస్థాయిలో చాలా బలంగా ఉంది ఈసారి ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలందరి అభివృద్ధి కోసం మౌలిక వసతులు కల్పిస్తూ మరోవైపు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే కేసీఆర్ మాత్రం కుట్ర రాజకీయాలతో అధికార దుర్వినియోగం చేస్తున్నాడు. కాంగ్రెస్-బిఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతో టికెట్ల పంపిణీ నుండి గెలిచాక పార్టీ మార్పు వరకు అన్ని అంశాల్లో ముందస్తు అవగాహనతోనే ప్రజల ముందుకు వస్తున్నారు కాకతీయుల రాజధాని హనుమకొండ నగరం ని ఖబ్జాదరులకు అడ్డాగా మార్చిన ఘనత ఇక్కడి ప్రజాప్రతినిధులది. బిజెపి కార్యకర్తలు అందరూ మరింత ఉత్సాహంతో ఎన్నికల సమరంలో పార్టీ గెలుపు కోసం అవిశ్రాంతంగా కృషి చేసి బిజెపిని అధికారం దిశగా నడిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, బిజెపి నాయకులు మట్ట రాజశేఖర్ రెడ్డి, గుజ్జుల మహేందర్ రెడ్డి, కే విజయలక్ష్మి, మునిగల పద్మ, పుల్యాల రవీందర్ రెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి, చల్లా జైపాల్ రెడ్డి, మందాటి వినోద్, నాను నాయక్, వలబోజు శ్రీనివాస్, నర్మెట్ట శ్రీనివాస్, కురీమిండ్ల సధి, మధుచంద్ర యాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీ స్కీంలు తక్షణమే అమలు చేస్తాం





**నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, అక్టోబర్ 25, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారని, తొమ్మిది నర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలని నాయిని రాజేందర్ రెడ్డి ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారు. వినయ్ భాస్కర్ నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాజీపేటకు బస్టాండ్ జూనియర్ కాలేజి కావాలని కొట్లాడినవు కదా మరి ఇప్పుడు మీ ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది మరి ఎందుకు నువ్వు తేలేక పోయావు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాము, కాంగ్రెస్ పార్టీ ఏదయితే చెబుతుందో అది ఖచ్చితంగా చేస్తుంది ఇది వరకు చేసాము ఇప్పుడు చేస్తాం కాబట్టి ప్రజలందరు మోసపూరిత బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టి మానస, టి మధు, మహమ్మద్ అంకుష్, ఇప్ప శ్రీకాంత్, గరిగె శివ, బొబ్బిలి నాగరాజు, బాలకృష్ణ, నికుంజన్, మహమ్మద్ బిలాల్, కిరణ్, హుస్సేన్, బంక సంపత్, అంబెద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు టి సుధాకర్, పి ఆంజనేయులు, నాగపురి లలిత, రంగు సుధీర్, ఆరూరి సాంబయ్య, కె సమ్మయ్య, ఫాన్సిస్ రెడ్డి, సయ్యద్ అఫ్సర్, మహమ్మద్ ఆఫ్జల్, నసీం జహాన్, క్రాంతి భరత్, తాళ్లపల్లి మేరీ, బంక సరళ, గుంటి స్వప్న, పల్లకొండ సతీష్, నాయిని ఉదయ్ రెడ్డి, మేకల ఉపేందర్, నవీద్, గుర్రం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చెన్నారావుపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు బంధు, రైతు రుణమాఫీ, రైతు భీమ, మృతి చెందితే 5 లక్షల ఇన్సూరెన్స్, దళితులకు దళిత బంధు, డ్రిబ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు, ఎల్ఓసి లు, సీఎం రిలీఫ్ ఫండ్స్, సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డయాలసిస్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, సెంట్రల్ లైటింగ్స్, మెడికల్ కలేజ్ లాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించిన వాటి గురించి ప్రజల్లోకి ముఖ్య కార్యకర్తలు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి మన నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డిని రెండవ సారి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. రైతు కోర్డినేటర్ బుర్రి తిరుపతి, జిల్లా కోఆఫన్ సభ్యులు రఫీ, జిల్లా రైతు కోర్డినేటర్ తుటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, వార్డు సభ్యులు బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గట్ల రాంబాబు, రమేష్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక



**నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లే గ్రామం కాకిపడగల సమాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ చేరారు. చేరిన వారిలో సాంభరాజు, రవి కుమార్, భూమయ్య, సారయ్య, రాజు, మునేష్, శ్రీనివాస్, హనుమంతు, నాగరాజు, బద్రి, సదయ్య, సాగర్, సురేష్, శ్రీకాంత్, ప్రశాంత్, రంగయ్య, శేఖర్, రాజ పోశాలు, రాకేష్, భరత్, చిన్న పోశాలు, హనుమంతు, లక్ష్మయ్య, నాగరాజు, చిన్న సారయ్య, తిరుపతి, అరవింద్, ఎల్లయ్య, దేవేందర్, శ్రీను, కమల్ ఉన్నారు. వీరిని స్థానిక, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు కమలాపూర్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** మంగపేట మండల కమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా పున్నారావు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చింతా పరమాత్మ తల్లి ఇటీవల స్వర్గస్తులవ్వగా బుధవారం వారి దశదినకర్మకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, రాష్ట్రా నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**- ఎన్నికల నియమావళిని సక్రమంగా అమలు చేయాలని సూచన..**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉండాలని కోరారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ. 50 వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు తగిన ఆధారాలను చూపాలని, లేనట్లయితే నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతముగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని వారు తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

**- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇస్తుంది ..**

**- స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



**వేలేరు, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వేలేరు మండల పరిధిలోని మల్లికుదుర్ల, గుండ్ల సాగరం గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారెంటీ లను తప్పకుండా అమలు చేస్తామని ఆ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ....

1) మహాలక్ష్మి పథకం : మహిళలకు ప్రతీ నెల రూ. 2500/-, కేవలం రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,
2) రైతు భరోసా పథకం : ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ. 15,000/-, రూ. 12,000/- వ్యవసాయ కూలీలకు, వరి పంటకు క్వింటాల్ కు రూ. 500 బోనస్,
3) గృహ జ్యోతి పథకం : ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్,
4) ఇందిరమ్మ ఇళ్లు పథకం : ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,
5) యువ వికాసం పథకం : విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్,
6) చేయూత : వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ. 4,000 పింఛన్, పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ..**





**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి :** ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ రోజు చేయవలసిన విధులపై సెక్టోరల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్స్, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అర్‌డిఓ రమాదేవి, నోడల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, సెక్టోరల్ అధికారులు, ఎంపిడిఓ లు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



**నర్మెట్ట, అక్టోబర్ 25, మనం న్యూస్ :** మండలంలోని వెల్దండ గ్రామంలో దుర్గామాత ఆలయనికి సర్పంచ్ నర వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు బుధవారం శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలంతా నీటి బిందెలతో ఆలయాన్ని జలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించారు. త్వరగా పూర్తి చేస్తామని ప్రజా ప్రతినిధుల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు



**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కడియం**

**లింగాల ఘనపురం, అక్టోబర్ 25, మనం న్యూస్ :** స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి సమక్షంలో మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చేందిన బిజెవైఎం మాజీ మండల అధ్యక్షులు వెంకట్ తో పాటు 50 మంది యువకులు బుధవారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా వీరిని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవంద్ర మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సిద్దు గౌడ్, నాయకులు పొన్నాల శేకర్ రెడ్డి, సోమి రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పెండ్లి కరుణాకర్ రెడ్డి, సుదీర్, పొన్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌ను ఓడించడం ఎవరితరం కాదు

**- కాంగ్రెస్ పార్టీ 34,36 వ డివిజన్ల అధ్యక్షులు బిఆర్ఎస్ లో చేరిక**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధిపై ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ 34 వ డివిజన్ అధ్యక్షులు పరిమిల్ల బిక్షపతి, 36 డివిజన్ అధ్యక్షులు ఎస్కె సోహెల్ బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే నరేందర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ గత పాలకులు వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిని వెనుక పడేశారని ప్రజల అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం తోడ్పాటునందించలేదన్నారు. ప్రజలను అడ్డం పెట్టుకొని వారి వ్యక్తిగతంగా సంపాదించుకున్నారే తప్ప ఏనాడు నియోజకవర్గం బాగు కోరలేదన్నారు. తాను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ అవసరాలు తెలిసిన వ్యక్తిగా ఒక నిరుపేదకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మునుపెన్నడూ చూడని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించానన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ డివిజన్ కు అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వన తాను చేస్తున్న అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలపాలని వారు బిఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వరంగల్ నగరంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ ఫలాలు నిరుపేదలకు ఉపయోగకరంగా ఉన్నాయని వరంగల్ జిల్లా కేంద్రం తీసుకురావడం, కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 1250 కోట్లతో నిర్మించడం, వరంగల్ బస్టాండ్ రోడ్లు డ్రైనేజీ డబుల్ బెడ్ రూములు అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తున్న కేసీఆర్, ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని చేరినట్టు వారు చెప్పారు ఎమ్మెల్యే నరేందర్ అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఎండి పుర్కాన్, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, శర్ఫొద్దీన్, భూపాల్, సురేష్, యాకయ్య, అధ్యక్షుడు గుల్బర్, అక్బర్, సురేష్, రాంకీ, లడ్డు పాల్గొన్నారు.

## హసన్పర్తి కమలాపూర్, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ల ను సందర్శించిన వరంగల్ సిపి





**వరంగల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తొలిసారిగా హసన్‌పర్తి, ఎల్కతుర్తి, కమలాపూర్ పోలీస్ స్టేషన్ల ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ను కమిషనర్ పరిశీలించచదంతో పాటు అధికారులు సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో పోలీసులు కీలకంగా నిలవాలని, అలాగే ఎన్నికలలో తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించేందుకు ప్రజల్లో మనోధైర్యాన్ని పెంపొందించాలని, అనంతరం రాబోవు శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు చెపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు, సిబ్బంది కి సూచించారు. ఈ తనిఖీల్లో కాజీపేట ఏసిపి డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ లు గోపి, సంజీవ్, ప్రవీణ్ కుమార్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శనగర్ లో రెండు ఇండ్లలో చోరీ బంగారం నగదు అపహరణ





**కాటారం, అక్టోబర్ 25, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ లో సోమవారం రాత్రి సుమారు 9 నుండి 10:00 గంటల మధ్యలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో దొంగలు పడి 20 వేల నగదు, ఐదు తులాల బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా రేపాల వేణుగోపాల్ కుటుంబం మరియు అంగన్వాడీ టీచర్ శ్రీలత రెడ్డి ల కుటుంబాలు తమ ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లడంతో గమనించిన దొంగలు చోరీకి పాల్పడినట్లుగా తెలుస్తుంది. అది కూడా ఒంటరిగా ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు పలు దొంగతనాలకు పాల్పడుతున్నారు సీసీ టీవీ లో రికార్డయిన దృశ్యాలు, క్లూస్ టీం రంగంలోకి దిగి సాక్షాదారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. కాటారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కాటారం పోలీసులు.

## ఎమ్మెల్యే పెద్దికి కృతజ్ఞతలు తెలిపిన కురుమ సంఘం నాయకులు



**నర్సంపేట టౌన్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** కురుమ సమాజిక వర్గ ఆరాధ్య దైవం శ్రీ బీరన్న దేవాలయం నిర్మాణం కొరకు 50 లక్షల రూపాయల నిధుల మంజూరుకు కృషి చేసిన నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ని పాపయ్యపేట గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అన్ని సామాజిక వర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేసే ప్రతిభావంతులైన నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని, నిత్యం ప్రజల్లో ఉంటూ నిస్వార్థమైన సేవాగుణం కలిగిన పెద్దన్న నాయకత్వాన్ని విశ్వసిస్తున్నట్లు ఈ సందర్భంగా వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## కారే కావాలి .. సారే రావాలి

**-బైక్ పై జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్న మహేష్**

**-ఎమ్మెల్యే నరేందర్ ను కలిసిన వీరాభిమాని**



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో "కారే కావాలి సారే రావాలి" అనే నినాదంతో బైక్ పై జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్న కేసీఆర్ వీరాభిమాని మహేష్ (వికలాంగులు) కేసీఆర్, బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను తన బైక్ పై ప్లెక్సీలు ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు అందులో భాగంగా బుధవారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నన్నపునేని నరేందర్ ని కలిసి తన బైక్ యాత్ర గురించి వివరించి అభివృద్ధి పథకాలు, తన యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే నరేందర్ కు అందించారు నియోజకవర్గ వ్యాప్తంగా తన ప్రచారం కొనసాగుతుందని మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మహేష్ ను అభినందించారు


## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి 10 కుటుంబాలు చేరిక



**నర్సంపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు బుధవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో డోలీ యువరాజు, బొమ్మకంటి మొగిలి, గంగారపు రవీందర్, గంగారపు దయాకర్, గంగారాపు నరేష్, గంగారపు కొమురమ్మ, జెరిపోతుల అనిత పవన్, గాంగారపు నీలమ్మ, బోలెంపల్లి దేవేంద్ర ఉన్నారు. వీరిని స్థానిక సర్పంచ్ గంగారపు వనమాల, ఉప సర్పంచ్ ఇటుకల నాగేష్, నాయకులు రాజేశ్వర రావు, కొంకటీ పోషాలు, చెన్న ధర్మారావు తదితరులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూపాలపల్లిలో ఊపందుకున్న ప్రచారం

- పెరుగుతున్న జంప్ జిలానీలు..
- మలుపులు తిరుగుతున్న రాజకీయాలు..
- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు..



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 25, మనం ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రచారం ఊపందుకుంది. రాజకీయ పరిస్థితులు వేడెక్కాయి. జంప్ జిలానీలతో రాజకీయాలు మలుపులు తిరుగుతున్నాయి. ఎవరికి వారు దూకుడుగా ప్రచారాలు నిర్వహిస్తూ అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి గండ్ర సత్యనారాయణ రావు, బీజేపీ నుండి చందుపట్ల కీర్తి రెడ్డిలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో నిల్చున్నారు. కాగా మూడు పార్టీల్లో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థుల ప్రచారాలతో గ్రామాలు రాజకీయంగా హీట్ ఎక్కాయి. అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారంలో దూకుడు పెంచారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూనే గ్రామాల్లో ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. పెరుగుతున్న జంప్ జిలానీలు భూపాలపల్లి నియోజకవర్గంలో జంప్ జిలానీలు పెరిగిపోతున్నారు. కాంగ్రెస్, బిజెపిల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి కొంతమంది కార్యకర్తలు చేరితే, బీఆర్ఎస్, బిజెపిల నుండి కాంగ్రెస్ పార్టీలోకి అదే స్థాయిలో నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారు. ఈ క్రమంలో అలక బూనిన నాయకులు, కార్యకర్తలను బుజ్జగిస్తూ అన్ని విధాల అండగా ఉంటామని ఎమ్మెల్యే అభ్యర్థులు హామీలు ఇస్తున్నప్పటికీ ఆయా మండలాల్లో వలసలు ఆగడం లేదు. ఇటు నుండి అటు, అటు నుండి ఇటు వలసలు పోతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. నాయకులు, కార్యకర్తల చేరికలతో నియోజకవర్గంలో బలమైన పార్టీలు బలహీనంగా, బలహీన పార్టీలు బలమైన పార్టీలుగా మారుతున్నాయి. రోజులు గడిచిన కొలది రాజకీయాలు మలుపులు తిరుగుతుండడంతో ఏ అభ్యర్థికి విజయం చేకూరుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది.

**- గెలుపు పై ఎవరి ధీమా వారిదే..**

భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, చందుపట్ల కీర్తి రెడ్డి లు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకుంటూ ముందడుగు వేస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గత కొద్ది రోజుల క్రితం నిర్వహించిన మంత్రి కేటీఆర్ పర్యటనతో బీఆర్ఎస్ పార్టీ ఎంతో బలోపేతంగా కనిపించినప్పటికీ రోజులు గడిచిన కొలది కొంత బలహీనపడ్డట్టయింది. ఇటీవలే ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పర్యటనతో కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఉత్సాహం నింపినట్లైయింది. అప్పటినుండి కాంగ్రెస్ లోకి వివిధ పార్టీల నుండి చేరికలు పుంజుకోవడంతో ఆ పార్టీ బలోపేతంగా కనిపిస్తుంది. అదేవిధంగా బిజెపి పార్టీ నుండి బరిలోకి దిగిన కీర్తి రెడ్డి తనదైన శైలిలో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ ఆ పార్టీకి మూడో స్థానంలోనే ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు సాగనున్నట్లు తెలుస్తోంది. ఇరు పార్టీలు సమఉజ్జీవులుగా బరిలో ఉన్నట్లు కనిపిస్తుండడంతో ఎవరు విజయం సాధిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది.

# ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 25, మనం న్యూస్ :** నల్లబెల్లి మండల కేంద్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామ గ్రామాన ముఖ్య కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహిస్తున్న తరుణంలో బుదవారం రుద్రగూడెం, మేడేపల్లి, నల్లబెల్లి, గోవిందపూర్ గ్రామాలలో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ఎంతో కీలకమైనవని ప్రతి గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా సమన్వయం చేసుకోవాలని అందరూ కలిసికట్టుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఎన్నికల ఇంచార్జ్ పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళి మాట్లాడుతూ మన గ్రామాలను ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని, మన గ్రామాలను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటేనే మళ్లీ అభివృద్ధి ఫలాలను మన గ్రామాలలో పొందేలాగా చేసుకోవచ్చని, దానికోసం మన అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ని తప్పనిసరిగా అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో నల్లబెల్లి ఎంపిపి ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ఎన్నికల ఇంఛార్జి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళి, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్, వైస్ ఎంపిపి గందే శ్రీలత శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపిపి కక్కేర్ల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, మాజీ ఎంపిటిసి నుటెంకి సూరన్న, విడియల ప్రభాకర్, రుద్రగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్, ముఖ్య నాయకులు అలాగే మేడిపల్లి, నల్లబెల్లి, గోవిందపూర్ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నాయకులు



**రఘునాథపల్లి, అక్టోబర్ 26, మనం న్యూస్ :** మండలంలోని ఇబ్రహీంపురం, కొత్తగూడెం, మంగల్ బండ తండా, ప్రతేషాపూర్ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చంద్రా రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏండ్ల నుండి గతంలో ఇబ్రహీం గ్రామంలో ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్లాట్లను చేయగా వాటిని ఇప్పుడున్న ఎమ్మెల్యే ప్రభుత్వ క్రీడా స్థలానికి తీసుకున్నదని దీనివల్ల ఇబ్రహీంపురం గ్రామ ప్రజల నోట్లో మట్టి కొట్టారని ఆయన అన్నారు. అలాగే గతంలో కడియం శ్రీహరి ఈ గ్రామానికి వచ్చినప్పుడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని చెప్పి ఇంతవరకు ఈ ప్రభుత్వం ప్రజలకు ఏమి అభివృద్ధి చేయలేదని ఏదైనా అభివృద్ధి చేసిందంటే గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, అర్హులందరికీ పింఛన్లు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు రాబోయే ఎలక్షన్ లో చేతి గుర్తుపై ఓటు వేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, లింగాల జోగారెడ్డి, సర్పంచ్ హయత అలీ, తోటకూరి రమేష్, గుగులోతు కొమురెల్లి, గూడేల్లి సురేష్, మొహమ్మద్ షబ్బీర్ మియా, కల్లెడపర్వతాలు, కొలిపాక మల్లేష్, రాజకుమార్ పాల్గొన్నారు.

## కొమురయ్య కుటుంబానికి అండగా ఉండాలి

-మొగుళ్ళపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 25, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి కొమురయ్య సోమవారం అనారోగ్యంతో చనిపోయాడు. తన సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న బుధవారం ఉదయం వారి ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. మృతుడు కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, దేవునూరి కుమారస్వామి, గుడిమల్ల రమేష్, చెక్క శ్రీధర్, రమేష్, వార్డు మెంబర్స్, శనిగరపు సారమ్మ-లింగయ్య, శనిగరపు శ్రీనివాస్, బండారి కొమురయ్య, బండారి సమ్మయ్య, బండారి రాజయ్య, వంతడుపు చందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను సందర్శించిన డీఎస్పీ రాములు



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 25, మనం న్యూస్:** ఎన్నికల కోడ్ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పెద్దవాగు బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను భూపాలపల్లి డిఎస్పీ రాములు బుధవారం సందర్శించారు. అనంతరం అటువైపుగా వెళుతున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సంభవిస్తున్న తరుణంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజలను మభ్యపెట్టేందుకు మద్యం, డబ్బులను ఇతరత్రా వస్తువులను పంచేందుకు వీలు లేకుండా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ దాసారపు వేణు చందర్, మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిట్యాల ఎంఎంసి చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 25, మనం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పసర గొండ నరేష్ దంపతుల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేష్ దంపతుల దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## గణేష్ పల్లిలో ఉచిత వైద్య శిబిరం



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 25, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని గణేష్ పల్లిలో మొగుళ్ళపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి స్థానిక సర్పంచ్ తిప్పారపు యుగేందర్ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, డయేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, డాక్టర్ల సూచనలను పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని ప్రజలకు సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన 48 మందికి వైద్య పరీక్షలు చేయగా ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి రక్త నమూనాలను సేకరించడం జరిగిందని డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. అనంతరం గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, పంచాయతీ సెక్రెటరీ మమత, ఆశాలు, మాధవి, సునీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వంత గూటికి చేరిన బత్తుల కుమార్




**వరంగల్ టౌన్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు బత్తుల కుమార్ బుధవారం ' ఓ' సిటి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ బత్తుల కుమార్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ యూత్ నాయకులు సాగర్, రాంకి యాదవ్, రాజుకుమార్ ముఖ్య నాయకులు ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సత్కరించిన ఎమ్మెల్యే అరూరి



**ఐనవోలు, అక్టోబర్ 25, మనం న్యూస్ :** ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన యాకర సుప్రియ, యాకర శ్రీనాథ్ లు ఇటీవల హర్యానా లో జరిగిన జాతీయ స్థాయి బ్యాట్మెంట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఎమ్మెల్యే క్రీడాకారులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

# మ్యానిఫెస్టోకి ఆకర్షితులై కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



**ఐనవోలు, అక్టోబర్ 25, మనం న్యూస్ :** ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే 100 మంది కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్, జంపాల సుమన్, హనీఫ్, అఫ్రోజ్, పొన్న గోపాల్, తోట రవి తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల రాములు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కంజర్ల రమేష్, స్థానిక ఎంపిటిసి రమేష్, ఉపసర్పంచ్ బొల్లం ప్రకాష్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ పడిదెల సమ్మారావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ అలీ, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, సిపిఐ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కార్యాలయంలో కోమటి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, సిపిఐ నాయకులు సిపిఎం మాజీ అధ్యక్షులు బోయిన సుధాకర్, మాజీ ఉపాధ్యక్షులు కనకరాజు, కార్యదర్శి హరికృష్ణ, యూత్ అధ్యక్షులు పరిశి రాజు, పార్టీ సీనియర్ నాయకులు కాగితాల ఉప్పలయ్య, యువజన నాయకులు నవీన్, యాకయ్య, శివప్రసాద్, గణేష్, పర్ష కుమార్ వీరు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కాంగ్రెస్ పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల ఐలయ్య, మండల అధ్యక్షులు జూలకుంట్ల శిరీష రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల మహిళా నాయకురాలు జ్యోతి రెడ్డి, మౌనిక, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న కార్యకర్తలు పాల్గొన్నారు .

# 28న స్టేషన్ ఘనపుర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం





### -స్టేషన్ ఘనపుర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే -అభ్యర్థి యంఎల్‌సి కడియం శ్రీహరి

**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 25, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదన్నారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు అవుతున్నట్లయితే ఎన్నికల నుండి విరమించుకుంటా అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర లో సంక్షేమ పథకాలున్నాయన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ మానిఫెస్టో ను తయారు చేస్తున్నామని స్టేషన్ ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనే అనేకతంటాలు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజుకొక విధానాలు ప్రజలకు చెబుతున్నారని వారు ఏలుతున్న రాష్ట్రాలలో కనీసం విద్యుత్తు ఐదు గంటలు ఇవ్వకపోగా ఇక్కడ మాత్రం తెలంగాణలో మేము జెండా ఎగరవేస్తాము ప్రజలు మా వెంటే ఉన్నారంటూ గొప్పలు చెప్పుకుంటు న్నారని భారతీవరంగా విమర్శించారు. ఈ నెల 28 న స్టేషన్ ఘనపుర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు జిల్లాకు చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ టీ రాజయ్య, అరూరి రమేశ్ ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సిహెచ్ నరేందర్ రెడ్డి. వెంకన్న, రాపోలు మధుసూదన్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, అయోధ్య కరుణాకర్, పోగుల సారంగపాణి, రాజేష్ నాయక్, ఎంపిటీసీ గన్న నర్సింహులు, మాజీ సర్పంచ్ ఇల్లెందుల ప్రతాప్, ఎంపీపీ రేఖ గట్టయ్య, ఉప సర్పంచ్ నీలా ఐలయ్య, గట్టు రమేష్, తెల్లాకుల రామకృష్ణ. వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్లు, నాయకులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.